# AP DSC
# SGT

## Previous Year Paper
2012

Adda247
GET IT ON Google Play

Total no. of Printed Pages : 32
ముద్రించిన మొత్తం పేజీలు : 32

BOOKLET **D**
బుక్‌లెట్

Hall Ticket No. / హాల్ టికెట్ నెంబరు

Signature of Invigilator / పర్యవేక్షకుని సంతకం

# TRT-1111-TM

**Time : 2 Hours, 30 Minutes**
సమయం : 2 గం॥ 30 ని॥ లు

**Max. Marks : 160**
గరిష్ఠ మార్కులు : 160

**Instructions to the candidates :**
అభ్యర్థులకు సూచనలు :

1. Write your Hall Ticket number in the box provided at the left side of the booklet immediately after receiving the Test Booklet.
   పరీక్షా బుక్‌లెట్‌ను తీసుకొన్న వెంటనే బుక్‌లెట్ ఎడమవైపు భాగంలో ఉన్న బాక్సులో మీ హాల్ టికెట్ నెంబరు రాయాలి.
2. Check whether the Test Booklet contains as many pages as are printed on the top of this page.
   ఈ పేజీ పై భాగంలో ముద్రించిన విధంగా పరీక్షా బుక్‌లెట్‌లో అన్ని పేజీలు ఉన్నాయో లేదో పరిశీలించుకోవాలి.
3. Check whether all pages are printed properly. Do not remove any pages from the Test Booklet.
   పరీక్షా బుక్‌లెట్‌లోని అన్ని పేజీల్లో ముద్రణ సరిగా ఉందో లేదో సరిచూసుకోవాలి. పరీక్షా బుక్‌లెట్ లోని ఏ ఒక్క పేజీని తీసివేయకూడదు.
4. Indicate your answers in the given OMR answer sheet only. Read the instructions given on both sides of the OMR answer sheet and follow them accordingly. Do not write the answers in the Test Booklet.
   మీ సమాధానాలు ఇచ్చిన OMR సమాధాన పత్రంలోనే గుర్తించాలి. OMR సమాధాన పత్రానికి ఇరువైపుల ఇచ్చిన సూచనలను చదివి తదనుగుణంగా పాటించాలి. పరీక్షా బుక్‌లెట్‌లో సమాధానాలు రాయకూడదు.
5. This Test Booklet consists of 160 multiple choice questions. Answer all questions. Each question carries one (1) mark only.
   ఈ పరీక్షా బుక్‌లెట్‌లో 160 బహుళైచ్ఛిక ప్రశ్నలున్నాయి. అన్ని ప్రశ్నలకు సమాధానాలు ఇవ్వాలి. ప్రతి ప్రశ్నకు ఒక మార్కు (1) మాత్రమే ఉంటుంది.
6. Do not do any rough work in the Test Booklet. Use only the white paper provided at the end of the question booklet for rough work.
   పరీక్షా బుక్‌లెట్‌లో ఎలాంటి చిత్తు పని చేయకూడదు. పరీక్షా బుక్‌లెట్ చివరలో ఇచ్చిన తెల్ల కాగితాన్ని మాత్రమే చిత్తు పనికై వినియోగించాలి.
7. After completion of the examination, hand over the OMR answer sheet to the Hall Superintendent without fail.
   పరీక్ష పూర్తి అయిన వెంటనే OMR సమాధాన పత్రాన్ని హాలు సూపరింటెండెంట్‌కు తప్పని సరిగా అందజేయాలి.
8. Candidate will not be permitted to leave the examination hall till the completion of the stipulated examination time.
   నిర్దేశించిన పరీక్షా సమయం పూర్తి కాకుండా పరీక్షా గదిని విడిచి వెళ్ళేందుకు అభ్యర్థిని అనుమతించరు.

Adda247

GET IT ON Google Play

## PART-I

## GENERAL KNOWLEDGE AND CURRENT AFFAIRS

BOOKLET **D**

1. భారత రాజ్యాంగానికి చేసిన మొదటి సవరణ దీనికి సంబంధించింది :

   (1) రాష్ట్రాల ఏర్పాటు

   (2) సార్వత్రిక ఎన్నికలు

   (3) ప్రాథమిక విధులు

   (4) ప్రాథమిక హక్కులు

2. 'లోక్‌పాల్' ఏర్పాటుకు సిఫార్సు చేసిన పరిపాలన సంస్కరణల సంఘం అధ్యక్షులు :

   (1) సంతోష్ హెగ్డే

   (2) మొరార్జీ దేశాయి

   (3) అన్నా హజారే

   (4) జయప్రకాశ్ నారాయణ్

3. రాష్ట్ర అడ్వోకేట్ జనరల్‌ను నియమించే వారు :

   (1) రాష్ట్రపతి

   (2) రాష్ట్ర ప్రధాన న్యాయమూర్తి

   (3) రాష్ట్ర ముఖ్యమంత్రి

   (4) రాష్ట్ర గవర్నరు

4. 12 వ పంచవర్ష ప్రణాళిక విధాన పత్రంలో, మొట్ట మొదటి సారిగా రః అధ్యాయం ఉంది :

   (1) సహస్రాబ్ది లక్ష్యాలు, విద్య, ఆరోగ్యం

   (2) ఉగ్రవాదం, ఆందోళనలు, నియంత్రణ

   (3) సరళీకరణ, ప్రైవేటీకరణ, ప్రపంచీకరణ

   (4) అవినీతి, పారదర్శకత, పరిపాలన

5. పార్లమెంట్ సభ్యుల స్థానిక అభివృద్ధి పథకం (Member of the Parliament Local Area Development Scheme) అనేది :

   (1) రాష్ట్ర, స్థానిక సంస్థల ప్రణాళిక

   (2) కేంద్ర ప్రణాళిక

   (3) రాష్ట్ర ప్రణాళిక

   (4) స్థానిక సంస్థ ప్రణాళిక

6. 'జెండర్' అనే పదం, సూచించని వ్యక్తికి సంబంధించిన విశిష్ట లక్షణం

   (1) ఆర్థిక

   (2) సాంస్కృతిక

   (3) జైవిక

   (4) సాంఘిక

Adda247
GET IT ON Google Play



7. రవీంద్రనాథ ఠాగూర్ జాతీయ గీతం 'జన గణ మన'కు స్వరకల్పన చేసిన ప్రాంతం
(1) హరిద్వార్
(2) మదనపల్లి
(3) బెనారస్
(4) శాంతినికేతన్

8. 2011, అక్టోబరు 21 న ఐక్య రాజ్య సమితి భద్రతా మండలి ఎన్నికలో రెండు సంవత్సరాల తాత్కాలిక (nonpermanent) సభ్యత్వాన్ని పొందిన దేశం :
(1) ఉజ్బెకిస్థాన్ (Uzbekistan)
(2) కిర్గిస్థాన్ (Kyrgyzstan)
(3) భారతదేశం (India)
(4) పాకిస్థాన్ (Pakistan)

9. భారతదేశంలో 2011, అక్టోబరు లో జరిగిన ఇండియన్ గ్రాండ్ ప్రిక్స్ ఫార్ములా వన్ ఛాంపియన్‌షిప్ విజేత :
(1) జెన్సన్ బటన్
(2) ఫెర్నాండో అలోన్స్
(3) సెబాస్టియన్ వెట్టెల్
(4) మైఖేల్ షూమేకర్

10. ఇటీవలి కాలంలో ఒక అరబ్ దేశంలో నిరంకుశ పరిపాలనకు వ్యతిరేకంగా జరిగిన తిరుగుబాటు, స్వాతంత్ర్య సముపార్జన, ఆ ప్రాంతంలోని మిగతా దేశాలలో తిరుగుబాటుకు దారి తీసింది. ఆ దేశం :
(1) ట్యూనిషియా
(2) సిరియా
(3) లిబియా
(4) ఈజిప్టు

11. ప్రధానమంత్రి మన్మోహన్ సింగ్, 2012 సంవత్సరాన్ని వీరికి నివాళిగా 'జాతీయ గణితశాస్త్ర సంవత్సరం' గా ప్రకటించారు :
(1) శకుంతలా దేవి
(2) సుబ్రహ్మణ్యం చంద్రశేఖర్
(3) సి. వి. రామన్
(4) శ్రీనివాస రామానుజన్

12. ఇటీవలి కాలంలో, గ్రాండ్ స్లామ్ చరిత్రలోనే టైటిల్ మ్యాచ్ అతి దీర్ఘంగా కొనసాగింది ఆ టోర్నమెంట్
(1) ఫ్రెంచ్ ఓపెన్, 2011
(2) వింబుల్డన్, 2011
(3) యు. ఎస్. ఓపెన్, 2011
(4) ఆస్ట్రేలియన్ ఓపెన్, 2012

Adda247 GET IT ON Google Play



13. ఎక్కువ సెల్యూలోస్, తక్కువ లిగ్నిన్, ఆష్ ఉండటం వల్ల ఈ మొక్క ఫైబర్ కరెన్సీ పేపర్ తయారీకి అనుకూలంగా ఉంటుంది

(1) జ్యూట్

(2) కాటన్

(3) సన్‌హెంప్

(4) ఫ్లాక్స్

14. క్రింది వాటిలో 'మంచి' కొలస్ట్రాల్ :

(1) లిపోప్రోటిన్

(2) అత్యల్ప సాంద్రత గల లిపోప్రోటిన్ (VLDL)

(3) అల్ప సాంద్రత గల లిపోప్రోటిన్ (LDL)

(4) అధిక సాంద్రత గల లిపోప్రోటిన్ (HDL)

15. 1930, జనవరి 26 తేదిని మొదటి స్వాతంత్ర్య దినంగా నిర్ణయించిన కాంగ్రెస్ సమావేశం :

(1) కలకత్తా

(2) బొంబాయి

(3) కరాచి

(4) లాహోర్

16. మరాఠా రాజులకు సంబంధించిన 'చౌత్' అనే పదం దీనికి సంబంధించింది :

(1) ఆచారం

(2) ఆట

(3) పన్ను

(4) ప్రార్థన

17. పోలీస్ చర్య తరవాత హైదారాబాదు రాష్ట్రం మొదటి ముఖ్యమంత్రిగా పని చేసిన వారు :

(1) సాలార్‌జంగ్

(2) జె. ఎన్. చౌదరి

(3) కె. ఎమ్. మున్షీ

(4) కె. ఎమ్. వెల్లోడి

18. పురా-మధ్యధరా ప్రాంత వాసులనే (Palaeo-Mediterraneans) జాతి వారిని ఇలా కూడా పిలుస్తారు :

(1) ద్రావిడులు

(2) యూరోపియన్‌లు

(3) మంగోలాయిడ్‌లు

(4) ఇండో-ఆర్యన్‌లు

19. సునామీ ప్రభావం :

(1) చెప్పలేము

(2) సముద్రం అగాథ ప్రాంతాలలో ఎక్కువ

(3) సముద్రం మీద ఎక్కువ

(4) తీరం దగ్గర ఎక్కువ

20. ఆంధ్ర ప్రదేశ్‌లో పుట్టి, బంగాళా ఖాతంలో కలిసే నది :

(1) గుండ్లకమ్మ

(2) పెన్నా

(3) కృష్ణా

(4) వంశధార

Adda247 GET IT ON Google Play



21. ఉచిత నిర్బంధ విద్యకు బాలలహక్కు చట్టం, 2009 ప్రకారం, తల్లి దండ్రులు, 6–14 సం॥ వయస్సు గల తమ పిల్లలను బడిలో చేర్పించడం

(1) విధి కాదు

(2) విధి

(3) తప్పనిసరి

(4) ఐచ్ఛికం

22. హెచ్. ఐ. వి. / ఎయిడ్స్ ను నివారించటంలో భారత దేశంతో భాగస్వామ్యం వహించిన అంతర్జాతీయ సంస్థ

(1) యు. ఎస్. ఇ. పి.

(2) యు. ఎస్. డి. పి.

(3) యు. ఎన్. ఎఫ్. పి. ఏ.

(4) యునెస్కో

23. విద్య ప్రస్తుతము ఈ జాబితాలో ఉన్నది

(1) ఉమ్మడి జాబితా

(2) స్థానిక ప్రభుత్వం

(3) రాష్ట్ర జాబితా

(4) కేంద్ర జాబితా

24. జాతీయ విద్యా ప్రణాళికా చట్రం-2005 ప్రకారం, 'శిశుకేంద్రిత విద్యాబోధన' అనగా

(1) విద్యార్థులు, వారికి ఇష్టమైన వాటిని చేసేందుకు అనుమతించడం

(2) శిశువు ఎలాంటి పరిస్థితినైనా ఎదుర్కొనేలా సిద్ధ పరచేందుకు బోధించడం

(3) ఆకర్షణీయమైన శ్రవ్య-దృశ్యోపకరణాలతో బోధించడం

(4) విద్యార్థుల అనుభవాలకు, అభిప్రాయాలకు మరియు చురుకుగా పాల్గొనేందుకు ప్రాధాన్యత నివ్వడం

25. చట్ట బద్ధమైన 'భారత పునరావాస మండలి' – దీని అధీనంలో స్థాపించ బడింది

(1) సామాజిక న్యాయం-సాధికారతా మంత్రిత్వశాఖ

(2) జాతీయ ఉపాధ్యాయ విద్యామండలి

(3) ఆరోగ్యం మరియు కుటుంబ సంక్షేమ మంత్రిత్వశాఖ

(4) మానవ వనరుల అభివృద్ధి మంత్రిత్వ శాఖ

Adda247
GET IT ON Google Play



26. 1944 నాటి సార్జంట్ నివేదిక, ప్రధానంగా దీనిపై దృష్టి పెట్టింది

(1) సెకండరీ విద్య

(2) యుద్ధానంతర విద్యాభివృద్ధి ప్రణాళిక

(3) ఉన్నత విద్య

(4) దేశీయ విద్య

27. కింది వానిలో ఒక దానిని 'జాతీయ విద్యా ప్రణాళికా చట్రం, 2005' నొక్కి చెబుతున్నది.

(1) సమాచార, భావ ప్రసార సాంకేతిక పరిజ్ఞానాన్ని (ICT), ప్రాథమిక స్థాయి నుండి విద్యార్థులకు తప్పనిసరి

(2) ఆంగ్ల పరిజ్ఞానానికి అధిక ప్రాధాన్యత నివ్వాలి

(3) స్థానిక జ్ఞానానికి ప్రాధాన్యం ఉంటుంది

(4) ప్రపంచీకరణ దృష్ట్యా స్థానిక జ్ఞానానికి విలువ లేదు

28. విద్యాహక్కు చట్టం – 2009 ఈ నాటి నుండి అమలు లోకి వచ్చింది

(1) మార్చి 10, 2009

(2) ఏప్రిల్ 1, 2010

(3) ఏప్రిల్ 2, 2009

(4) మార్చి 1, 2010

29. ఈ కింది రాజ్యాంగ కల్పన ద్వారా అల్పసంఖ్యాకులు, విద్యా సంస్థలను స్థాపించు కొనుట మరియు నిర్వహించు కొనుటకు హక్కు కల్పించబడింది

(1) 30 వ అధికరణం

(2) 45 వ అధికరణం

(3) 28 వ అధికరణం

(4) 29 వ అధికరణం

30. జాతీయ విద్యా ప్రణాళికా చట్రం, 2005 ప్రకారం విద్యా ప్రణాళికలో కొత్త పాఠ్యవిషయాల (సబ్జెక్టులు) ను ఇలా చేర్చ వచ్చును.

(1) ముందటి విషయ ప్రణాళిక (సిలబస్)ను విద్యార్థులు పూర్తి చేసినట్లయితే

(2) ప్రస్తుతమున్న విషయాలలోకాని లేదా ఆ విషయాల ప్రాముఖ్యతను ఆధారంగా చేసుకొని ప్రత్యేక విషయంగా కాని

(3) ప్రస్తుతమున్న విషయాలు, నిర్వహిస్తున్న కృత్యాల ద్వారా

(4) ఒక ప్రత్యేక విషయంగా

31. కేంద్ర సహకారంతో అమలయ్యే "పాఠశాల విద్యకు పర్యావరణ సానుకూలతా పథకం, ఈ విద్యా సంవత్సరంలో ప్రారంభించ బడింది

(1) 1993–94

(2) 1988–89

(3) 1990–91

(4) 1981–82

Adda247 GET IT ON Google Play



32. 'జాతీయ పాఠ్య ప్రణాళికా చట్రం-2005' ప్రకారం, బోధనను తమ జీవికకు ఐచ్ఛికంగా భావిస్తూ, విద్యార్థతలూ ప్రేరణ పొందిన ఉపాధ్యాయులు లభించడం అనేది .

(1) ప్రభుత్వ పాఠశాలల నాణ్యతకు ఆవశ్యకమైన పూర్వ విధి

(2) ప్రైవేటు పాఠశాలల నాణ్యతకు ఆవశ్యకమైన పూర్వ విధి

(3) నాణ్యతకు ఆవశ్యకమైన పూర్వ విధి కాదు

(4) అన్నిరకాల పాఠశాలల నాణ్యతకు ఆవశ్యకమైన పూర్వ విధి

33. పాఠశాల 'లాగ్‌బుక్' ను ఈ అంశాలు నమోదు చేయుటకు నిర్వహించాలి

(1) కాల క్రమానుగతిలో సంఘటనల నమోదు

(2) విద్యార్థుల వ్యక్తి అధ్యయనాలు

(3) ఆదాయం మరియు వ్యయం

(4) తనిఖీ మరియు పర్యవేక్షణ నివేదికలు

34. 'కుర్జ్‌వీల్ రీడింగ్ మెషీన్'

(1) చిత్రాలను పఠించుటకు ఉపయోగపడుతుంది

(2) ముద్రిత సమాచారాన్ని వాగ్రూపంలోకి మరియు వాగ్రూప సమాచారాన్ని ముద్రిత రూపంలోకి మారుస్తుంది

(3) వాగ్రూప సమాచారాన్ని, ముద్రిత రూపంలోకి మారుస్తుంది

(4) ముద్రిత సమాచారాన్ని, వాగ్రూపంలోకి మారుస్తుంది

35. ఆహ్లాదం, సంతృప్తి లేకపోగా భయమూ, ఒత్తిడి తో కూడిన అభ్యసనం

(1) మంచి మార్కులు సంపాదించుటకు సహాయ పడుతుంది

(2) దీర్ఘకాలిక స్మృతికి దోహద పడుతుంది

(3) అభ్యసనాన్ని ఆటంకపరుస్తుంది

(4) అభ్యసనాన్ని పెంచుతుంది

Adda247

GET IT ON Google Play



36. 'కిశోరి శక్తి యోజన' – అనేది

(1) దారిద్ర్యరేఖకు దిగువనున్న బాలికల కుద్దేశింపబడిన ప్రత్యేక సౌకర్యం

(2) కౌమారదశలోని బాలురు, బాలికల వృత్తి విద్యకుసంబంధించింది

(3) కౌమారదశలోని బాలికల సాధికారతకు సంబంధించిన పథకం

(4) కౌమారదశలోని బాలురు, బాలికల కౌమార విద్య కొరకుద్దేశింపబడింది

37. పాఠశాల విద్యాప్రణాళికలో SUPW కింది ప్రతిపాదన ద్వారా ప్రవేశ పెట్ట బడింది

(1) ఈశ్వర్‌భాయ్ పటేల్ కమిటి

(2) సెకండరీ ఎడ్యుకేషన్ కమీషన్

(3) కొఠారి కమీషన్

(4) యూనివర్సిటీ ఎడ్యుకేషన్ కమీషన్

38. 'ఆండ్రగోజి' – అనే అభ్యసన విధానము ఏ దశ వారికి సంబంధించినది

(1) నవజాత శిశువులు

(2) ఉత్తరబాల్యదశ

(3) పూర్వబాల్యదశ

(4) వయోజనులు

39. 'ఉపాధ్యాయ వృత్తి పరత్వం' – అనగా

(1) అప్పగించిన బాధ్యతలను పూర్తి చేయుట

(2) వేతనాలు పొందుటకు భోధించుట

(3) ఉపాధ్యాయ నియామకానికి పూర్వం వృత్తి పరమైన కోర్సును పూర్తిగావించుట.

(4) వృత్తి పరత్వనియమావళికి అనుగుణ్యంగా ఉపాధ్యాయుడు నడుచుకొనుట.

40. నవోదయ విద్యాలయాల్లో ఏ తరగతి నుండి ప్రవేశం ఉంటుంది

(1) 8 వ తరగతి

(2) 7 వ తరగతి

(3) 5 వ తరగతి

(4) 6 వ తరగతి

Adda247 GET IT ON Google Play



41. 'సరాసతారం', 'విశ్వదర్శనం' వంటి ప్రముఖ రచనలు చేసిన రచయిత

(1) విద్వాన్ విశ్వం

(2) నండూరి రామమోహనరావు

(3) త్రిపురనేని గోపీచంద్

(4) మహీధర జగన్మోహనరావు

42. చిన్నయసూరి 'నీతిచంద్రిక'లోని, ఈ భాగంలో సరియైన పాత్రలు :

(1) మిత్రభేదం – కరటకుడు – జంబుకం

(2) మిత్రలాభం – బకము, కర్కటకం

(3) మిత్రలాభం – లఘుపతనకం, మంథరకం

(4) మిత్రభేదం – పింగళకం, హిరణ్యకం

43. 'చేతిలో పెట్టాను' – అను ప్రామాణిక భాషా ప్రయోగానికి, మాండలిక రూపం

(1) సేతి లెట్టాను

(2) సేతులో పెట్టను

(3) సేతులెత్తాను

(4) సేతులెట్టాను

44. 'నీ కృపావలోకంబు మాపయిం బొలయింపుము' అను గ్రాంధిక భాషా ప్రయోగానికి, వ్యావహారిక రూపం

(1) మీ దయతోడి కన్నులను మాపై నిలుపుము

(2) నీవు దయయుంచి చూపుల్ని నాపై వ్యాపింపుము

(3) నీ దయతో కూడిన చూపును మామీద వ్యాపింపజేయి

(4) నీ దయామయ వీక్షణాన్ని మాపై ప్రసరింపుము

45. అక్క నాచేత పాట పాడించింది – అనే వాక్యంలో, 'ఇంచు' – ప్రత్యయం

(1) సామర్థ్యార్థకం

(2) విధ్యర్థకం

(3) అనుమత్యర్థకం

(4) ప్రేరణార్థకం

46. ఇతోధికం – అనేసంధి పదాన్ని విడదీయగా వచ్చే పదాలు

(1) ఇతి + అధికం

(2) ఇతః + అధికం

(3) ఇత్ + ఓధికం

(4) ఇత + ఉధికం

Adda247 GET IT ON Google Play



47. జన్మవిముక్తి – అనే పదం ఈ తత్పురుష సమాసానికి ఉదాహరణ :

(1) పంచమీ తత్పురుష

(2) షష్ఠీ తత్పురుష

(3) తృతీయా తత్పురుష

(4) చతుర్థీ తత్పురుష

48. 'గర్వించి తను దివ్వ గడగి యేతెంచు' – అనే పద్యపాదం ఈ ఛందస్సుకు చెందింది.

(1) ఆటవెలది

(2) కందము

(3) తేటగీతి

(4) ద్విపద

49. 'ద్రౌపది చేతిలోని తలవెంట్రుకలు నల్లని త్రాచుపాములా అన్నట్లు వ్రేలాడుచున్నవి' – అనే వాక్యం, ఈ అలంకారానికి ఉదాహరణ

(1) ఉపమా

(2) రూపకం

(3) ఉత్ప్రేక్ష

(4) అతిశయోక్తి

50. నాలో అభ్యుదయ భావాలు పర్థిల్ల బడ్డాయి - అనే కర్మణి వాక్యానికి కర్తరి రూపం

(1) నాలోనూ అభ్యుదయ భావాలే పర్థిల్లాయి

(2) అభ్యుదయ భావాలు నాలో పర్థిల్లాయి

(3) నాలోనే అభ్యుదయ భావాలు పర్థిల్లేవి

(4) అభ్యుదయాలే భావాలుగా పర్థిల్లాయి

51. నువ్వునాతో, "నువ్వుమంచి వాడివి" అని అన్నావు – అనే ప్రత్యక్షానుకృతి వాక్యానికి, పరోక్షానుకృతిరూపం

(1) నువ్వునాతో, నేను మంచి వాడినని అన్నావు

(2) నేను నీతోనే, మంచి వాడినని అన్నావు

(3) నువ్వునాతో, మంచి వాడిగా ఉంటానన్నావు

(4) నువ్వు నాతో, నీవు మంచి వాడనని అన్నావు

52. 'కప్ప'–అను పదానికి, పర్యాయపదం కానిది

(1) దర్దురము

(2) మండూకము

(3) భేకము

(4) బంధురము



Adda247

Adda247 GET IT ON Google Play



53. నన్నయ, తన కవితా లక్షణాలలో ఒకటిగా చెప్పుకోనిది

(1) నానా రుచిరార్థ సూక్తి నిధిత్వం

(2) అక్షర రమ్యత

(3) రసాభ్యుచిత బంధం

(4) ప్రసన్నకథా కలితార్థ యుక్తి

54. 'బసవా బసవా బసవా .........', అను మకుటంతో, 108 చంపకోత్పలములతో, రచింపబడిన శతకం

(1) అనుభవసార శతకం

(2) వృషాధిప శతకం

(3) చతుర్వేదసార శతకం

(4) బసవేశ్వర శతకం

55. నార్లవెంకటేశ్వర రావు గారి ఈ రచన, ప్రక్రియారూప సహితంగా సరియైనది

(1) కొత్తగడ్డ – నాటికా సంపుటి

(2) నరకంలో హరిశ్చంద్రుడు – వ్యాస సంపుటి

(3) మూడుదశాబ్దాలు – నాటకం

(4) సీతజోస్యం–శతకం

56. ఆధునికాంధ్ర సాహిత్యంలో, సందేశ కావ్యంగా పేరొందిన, జాషువా గారి రచన

(1) స్వప్నకథ

(2) ముంతాజ్ మహల్

(3) గబ్బిలం

(4) పిరదౌసి

57. 'పునర్నవం'–అనేది, వీరు రచించిన కావ్యం

(1) జంధ్యాల పాపయ్యశాస్త్రి

(2) వేదుల సత్యనారాయణశాస్త్రి

(3) పుట్టపర్తి నారాయణాచార్యులు

(4) దాశరథి కృష్ణమాచార్యులు

58. శ్రీనాథుడు రచించిన 'భీమఖండం' – కావ్యానికి, మూలం

(1) లింగ పురాణం

(2) శివ పురాణం

(3) స్కాంద పురాణం

(4) మార్కండేయ పురాణం

Adda247 GET IT ON Google Play

## PART-IV
## LANGUAGE : II - ENGLISH

BOOKLET **D**

**59.** We've had the computer for three years.

The underlined tense form indicates ..................

(1) We have still got it.

(2) We will have it after three years.

(3) We used it only for three years.

(4) We no longer have a computer.

**60.** Choose the correct order of the sentences given below.

a) It was quite a shock.

b) Mr. Ram's family had decided to go to Goa for a vacation.

c) He immediately ran to a telephone booth and called home.

d) They were boarding the train, when Mr. Ram suddenly realized that he had forgotten the tickets at home.

(1) c), a), b), d)

(2) b), d), a), c)

(3) a), c), b), d)

(4) a), b), c), d)

**61.** Identify the set of all contrasting connectors.

(1) on the contrary, as a result, furthermore

(2) subsequently, consequently, however

(3) but, however, nevertheless

(4) therefore, nevertheless, furthermore

**62.** Identify the sentence with the correct punctuation marks.

(1) Bacon says – "Reading makes a full man – writing, an exact man, speaking – a ready man."

(2) Bacon says – "reading makes a full man, writing an exact man, speaking a ready man."

(3) Bacon says : "Reading makes a full man, writing an exact man, speaking a ready man."

(4) Bacon says, "Reading makes a full man, writing an exact man - speaking a ready man."

**63.** The Greek way of executing people was to make them drink a cup of hemlock.

The underlined word here means.

(1) praising

(2) killing

(3) honouring

(4) performing



Adda247

Adda247 GET IT ON Google Play



64. My uncle ................ Rs. 2,00,000 in his will to the Cancer Research Institute.

Identify the correct word to fill in the blank.

(1) bemused

(2) bereaved

(3) bequested

(4) bequeathed

65. Identify the meaning of the phrase underlined in the sentence.

Do you think they'll <u>get back together</u>?

(1) start fighting again

(2) start having a relationship again

(3) wind up

(4) disagree with each other

66. Match the parts of the sentences given in group A and B.

| Group A |
|---|
| A) If you are ill, |
| B) You would go to hospital. |
| C) If you had been ill, |
| D) If you were ill, |

| Group B |
|---|
| P) you would go to hospital. |
| Q) you will go to hospital. |
| R) if you fell ill. |
| S) you would have gone to hospital. |

(1) A – P, B – Q, C – R, D – S

(2) A – S, B – P, C – R, D – Q

(3) A – R, B – S, C – Q, D – P

(4) A – Q, B – R, C – S, D – P

67. The reported form of the sentence : She thought, "I'm sure it is not dangerous." is ..........

(1) She was sure that was not dangerous.

(2) She thought that wasn't dangerous.

(3) She thought it wasn't dangerous surely.

(4) She didn't think it was dangerous.

Adda247 GET IT ON Google Play



68. Choose the correct option to fill in the blank.

John was .......... accountant during the period 2001–2003.

(1) some
(2) the
(3) an
(4) a

69. Choose the suitable preposition from the alternatives given below.

The public is cautioned ......... pickpockets.

(1) on
(2) against
(3) about
(4) from

70. There is fog at the airport. The plane has been diverted.

Select the correct word to combine the above sentences into one.

(1) though
(2) yet
(3) therefore
(4) whereas

71. Have you ever seen your city from the top of a building, especially at night?

Identify the correct passive form of the sentence.

(1) From the top of a building, especially at night, have you been ever seen your city.
(2) Especially at night, from the top of the building, has your city ever seen?
(3) Has your city ever been seen by you from the top of a building, especially at night?
(4) Has your city been ever see by you from the top of a building, especially at night?

72. Literature is characterized by its artistic, its <u>suggestive</u>, its permanent qualities.

Identify the part of speech of the underlined word.

(1) an adverb
(2) a verb
(3) an adjective
(4) a noun



Adda247

Adda247 GET IT ON Google Play



**Read the passage carefully and answer question numbers 73 to 76 based on the passage.**

Although he was born in a little village near the coast and had gone to school in the nearest seaside town, Mr. Raghavan was not a lover of the sea; even when walking along the sands, he was always afraid of being cut off by the tide. He was not a very good swimmer, so perhaps this accounts for it.

Mr. Raghavan's family outings were often made to the beach. One day, his children pleaded to go to the beach. So Mr. Raghavan hired a boat and with his two children, rowed out into the bay. All went on well, but while turning back, a strong breeze sprung up and the currents were rather treacherous. Mr. Raghavan rowed hard but it seemed they were making little progress. The children waved to the people on the beach and were at last rescued. Mr. Raghavan's dislike of the sea was not diminished by this experience.

Now choose the correct answer for the following :

73. Mr. Raghavan was nervous of walking along the sands because ....
    (1) he had no love for the sea
    (2) there, the sea was infested with deadly monsters
    (3) he feared that the tide may cut him off from the land
    (4) the sea was too deep even near the coast

74. What did the children plead for?
    (1) Climb the cliff to have a better view of the bay
    (2) Go to a coastal resort
    (3) Take them for a picnic on the beach
    (4) Go out into the bay in a boat

75. What difficulties did they encounter when returning to the shore?
    (1) The boat they were rowing in suddenly developed a leak.
    (2) Sea-monsters surrounded the boat.
    (3) Treacherous currents developed as a result of strong winds.
    (4) The engine of the boat stopped functioning.

76. Why did the children wave?
    (1) They were bidding goodbye to the people on the shore.
    (2) To attract the attention of the people on the bank to their plight.
    (3) They had a joyous ride in the boat.
    (4) Their boat was sinking.

Adda247
GET IT ON Google Play



77. B చెల్లించిన ఇంటర్నెట్ చార్జీలు A చెల్లించిన దానికి మూడు రెట్లు మరియు వారిద్దరు చెల్లించిన మొత్తము రూ. 120 అయిన, B చెల్లించిన మొత్తము రూపాయలలో.

(1) 30

(2) 60

(3) 90

(4) 40

78. 200 మీటర్లు పొడవు గల ఒక రైలు, ప్లాట్‌ఫారము మీద నిలుచున్న ఒక మనిషిని 20 సెకనులలో దాటిన, రైలు వేగము (గంటకు కి. మీ.లలో)

(1) 36 ✓

(2) 25/9

(3) 18 ✓

(4) 10

79. శేష సిద్ధాంతమును ఉపయోగించి సాధించుటకు అనువైన బీజీయ సమాసము.

(1) $2x^{-2}+3x^{1/2}+7$

(2) $\frac{3}{2}x^{\sqrt{3}}+2x^2+5$

(3) $x^{3/4}+3x^{2/3}+4x^2+5$

(4) $x^4-3x^3+2x+5$ ✓

80. $8:5\frac{1}{3}$ నిష్పత్తి మరియు $3\frac{1}{5}:1\frac{1}{3}$ యొక్క విలోమ నిష్పత్తుల బహుళ నిష్పత్తి $50:x$ అయిన $x$ విలువ

(1) 180

(2) $\frac{160}{3}$

(3) 80

(4) 40

81. ఒక భిన్నములో హారము విలువ, లవము విలువ కంటే 2 ఎక్కువ లవ హారాలకు రెంటికి 5 చొప్పున కలిపిన ఆ భిన్నము $\frac{4}{5}$ గా మారినచో ఆ భిన్నము

(1) $\frac{5}{7}$

(2) $\frac{8}{10}$

(3) $\frac{3}{5}$

(4) $\frac{7}{9}$

82. క్రింది వాటిలో సత్యప్రవచనము

(1) ఏవైన రెండు చతురస్రాలు సరూపాలు

(2) ఒక దీర్ఘచతురస్రము, సమాంతర చతుర్భుజానికి సరూపము

(3) ఒక చతురస్రము, దీర్ఘ చతురస్రమునకు సరూపము

(4) ఏవైన రెండు లంబకోణ త్రిభుజాలు సరూపాలు

Adda247
GET IT ON Google Play



83. ఒక వ్యక్తి ఒక నెలలో చేసిన ఖర్చు మరియు పొదుపు వరుసగా రూ. 5,625 మరియు రూ. 1,875, అయితే ఆ నెలలో చేసిన పొదుపు శాతము.

(1) 75

(2) 35

(3) 20

(4) 25

84. 7 మీ. వ్యాసార్థము గల అర్ధవృత్తకారపు బాటలో పింకీ నాల్గు చుట్లు తిరిగిన, ఆమె ప్రయాణించిన దూరము (మీ.లలో)

(1) 115

(2) 125

(3) 144

(4) 110

85. 3 నోట్‌బుక్‌లు మరియు 1 పెన్‌ల వెల రూ. 100 లు, 5 నోట్‌బుక్‌లు మరియు 2 పెన్‌ల వెల రూ. 170 లు అయితే 2 నోట్‌బుక్‌లు మరియు 5 పెన్‌ల వెల (రూ. లలో)

(1) 110

(2) 105

(3) 90

(4) 80

86. $3\sqrt{3}$ సెం.మీ. భుజము గల సమబాహు త్రిభుజానికి గీయబడిన పరి వృత్తము యొక్క వ్యాసార్థము (సెం.మీ. లలో)

(1) $\sqrt{3}$

(2) 3

(3) 1.5

(4) 4.5

87. 4 కిలోగ్రాముల చక్కెర కొన్నవెల రూ. 120 లు అయిన, రూ. 195 లకు వచ్చు చక్కెర (కి. గ్రా. లలో)

(1) $7\frac{1}{2}$

(2) 7

(3) 6

(4) $6\frac{1}{2}$

Adda247

Adda247 GET IT ON Google Play



88. $\left(x+\frac{1}{x}\right)^2 = 3$, అయితే $x^3 + \frac{1}{x^3} =$

(1) $3\left(1-\sqrt{3}\right)$

(2) 0

(3) $6\sqrt{3}$

(4) 9

89. ఒక కోణము, దాని పూరక కోణమునకన్నా $26^0$ ఎక్కువైన దాని కోణము

(1) $74^0$

(2) $58^0$

(3) $77^0$

(4) $32^0$

90. 6 గురు వ్యక్తులు ఒక హోటల్‌కి వెళ్ళారు అందులో 5 గురు వ్యక్తులు ఒక్కొక్కరు రూ. 24 చొప్పున ఖర్చు చేశారు. 6 వ వ్యక్తి చెల్లించిన మొత్తము 6 గురి సరాసరి ఖర్చుకంటే రూ. 5 ఎక్కువైన, వారు చేసిన మొత్తము ఖర్చు (రూ.లలో)

(1) 29

(2) 120

(3) 150

(4) 30

91. ఒక గది యొక్క కొలతలు 6 మీ., 4 మీ. మరియు 4 మీ. ఆ గదిని 12 ఘనాకారపు పెట్టెలతో నింపిన, ఘనాకారపు పెట్టె భుజము (మీ. లలో)

(1) 8

(2) 4

(3) 3

(4) 2

92. $x+3y=13$ మరియు $2x+6y=13$ సమీకరణాల వ్యవస్థకు,

(1) అనంత సాధనలు ఉంటాయి

(2) సాధన లేదు

(3) రెండు సాధనలు మాత్రమే ఉంటాయి

(4) ఒక సాధన సమితి మాత్రమే ఉంటుంది

93. రెండు వరుస బేసి సంఖ్యల వర్గాల భేదాన్ని ఈ క్రింది వానిలో ఏది నిశ్శేషంగా భాగిస్తుంది

(1) 8

(2) 7

(3) 6

(4) 3

94. క్రింది వాటిలో శూన్య సమితి

(1) $\{x/2x=25;\ \ x\in R\}$

(2) $\{x/6x+6=0;\ \ x\in Z\}$

(3) $\{x/\sqrt{x+1}=2;\ \ x\in N\}$

(4) $\{x/x+1=0;\ \ x\in N\}$

Adda247 GET IT ON Google Play



**95.** సంయోజనీయ బంధాలలో ఏక బంధాన్ని ఈ విధంగా అంటారు.

(1) డెల్టా బంధం

(2) పై-బంధం

(3) హైడ్రోజన్ బంధం

(4) సిగ్మా బంధం

**96.** ఒక సమ్మేళనములో ఆక్సిజన్, సల్ఫర్ మరియు క్లోరిన్ కలవు. ఆ సమ్మేళనమును విశ్లేషించగా సల్ఫర్ ద్రవ్యరాశి 26.95%, క్లోరిన్ ద్రవ్యరాశి 59.61% ఉన్నాయి. ఆ సమ్మేళనము అణు ఫార్ములా

(1) $SO_2Cl_2$

(2) $SOCl_2$

(3) $SO_2Cl$

(4) $SOCl$

**97.** నిర్దిష్ట సంఖ్య గల నీటి అణువులతో కలసి ఉన్న అణు నిర్మాణము గల సమ్మేళనాలు

(1) ఆర్ద్ర

(2) నీటితోనిండిన

(3) అనార్ద్ర

(4) జల ద్రావణాలు

**98.** లూయి పాశ్చర్ సేవలకు సంబంధం లేనిది

(1) ట్రిపిల్ ఆంటిజన్

(2) ఆంత్రాక్స్ వ్యాధికి టీకా

(3) పాలను నిల్వచేయు పద్ధతి

(4) సూక్ష్మ జీవ శాస్త్రం

**99.** ఒక రైతు పంటలను నాశనంచేయు కొన్ని కీటకాలను సేకరించి, జీవశాస్త్రీయ నియంత్రణ కోసం వాటికి '$X$' కిరణాలను సోకింప చేసెను. ఈ పద్ధతి పేరు

(1) గట్టేషన్

(2) పొదగడం

(3) వంధ్యత్వమును కలుగ చేయు పద్ధతి

(4) పెర్టలైజేషన్

**100.** వరి రకాలకు సంబంధించి సరైన సమితి

(1) రవి, ఫల్గున, ధార్వార్ అమెరికన్

(2) బాస్మతి, హంస, పూసా మోతి

(3) జయ, మసూరి, సోనార-63

(4) హంస, ఫల్గున, రవి

Adda247 GET IT ON Google Play



101. ఒక పొలములో 'అజొటొబాక్టర్ బాక్టీరియా' సంవృద్ధిగా ఉన్నది. ఈ నేల వీటిని కలిగియున్నదని ఇది సూచించేది

(1) ఇనుము, మాంగనీసు

(2) నైట్రేటులు, నైట్రైటులు

(3) జింక్, బోరాన్

(4) పొటాష్, సోడియం

102. వెలుగు నిండిన బస్సులో రాత్రి సమయంలో ప్రయాణించు నపుడు బయటి వస్తువులు, దృశ్యాలను చూడలేము. కాని కాంతిని తీసివేసినపుడు బయటి వాటిని చూడగలము దీనికి కారణమైన కంటి భాగము

(1) కంటి కటకము

(2) కంటిపొర

(3) తారక, కనుపాప

(4) అశ్రు గ్రంధులు

103. క్రింది వాక్యములను పరిగణించండి

A. రక్తము ఆక్సిజన్‌ను మాత్రమే రవాణా చేస్తుంది

B. రక్తము శరీరములోని వివిధ భాగాల నుండి కార్బన్‌డైఆక్సైడు ను ఊపిరితిత్తులకు రవాణా చేస్తుంది

C. రక్తము వ్యాధులను కలుగచేసే క్రిములనుండి శరీరాన్ని రక్షించడంలో తోడ్పడుతుంది.

D. రక్తము శరీరభాగాలనుండి వ్యర్థ పదార్థాలను మూత్రపిండాలకి, చర్మానికి చేరవేస్తుంది

పై వాక్యములలో సరియైనది కానిది/వి.

(1) A, D మాత్రమే

(2) A మాత్రమే

(3) C మాత్రమే

(4) B, C మాత్రమే

104. ఒక మత్స్య ప్రజనన కారుడు తానుకోరుకున్న చేపల నుండి ఏ కాలములోనైనా అండాలు, శుక్రకణాలను పొందడానికై వాటికి ఒక హార్మోనును ఇంజెక్ట్ చేసెను. అతడు ఉపయోగించిన హార్మోను దీనినుంచి సేకరించబడినది.

(1) అవటుగ్రంధి

(2) ముష్కము

(3) స్త్రీబీజ కోశము

(4) పిట్యూటరీ గ్రంధి

105. హెడ్జ్‌హాగ్ శీతాకాలం ప్రారంభానికి ముందే, వాటి చర్మంకింద కొవ్వు పొరను ఏర్పరచుకోవడం ప్రారంభిస్తాయి. ఎందుకంటే,

A. ఉష్ణనష్టాన్ని తగ్గించుకోడానికి

B. చెమట విసర్జనాన్ని తగ్గించు కోడానికి

C. శక్తిని, ఉష్ణాన్ని ఉత్పత్తి చేయుటకు ఉపయోగించడానికి

పై ప్రవచనానికి జోడియైన వాక్యాలను గుర్తించుము.

(1) A, C

(2) A, B, C

(3) B, C

(4) A, B

106. ఒక బాలుడు కాపర్ సల్ఫేట్ మరియు కాస్టిక్ సోడా ద్రావణముల మిశ్రమాన్ని పాలకు చేర్చెను. పాలు వైలెట్ రంగు లోకి మారినవి. ఈ పరీక్ష పాలలో ఇది కలదని తెలుసుకొనుటకు

(1) గ్లూకోజ్

(2) మాంసకృత్తులు

(3) పిండి పదార్థాలు

(4) క్రొవ్వులు

Adda247 GET IT ON Google Play



107. నీటిలో మోటార్‌బోట్ ప్రయాణిస్తున్నప్పుడు ఏర్పడే తరంగాలు

(1) తిర్యక్ తరంగాలు మాత్రమే

(2) అనుధైర్ఘ్య తరంగాలు మాత్రమే

(3) తిర్యక్ మరియు అనుధైర్ఘ్య తరంగాలు

(4) తిర్యక్ తరంగాలు గానీ, అనుధైర్ఘ్య తరంగాలు గానీ కాదు

108. బంగారం యొక్క అయస్కాంత ససెప్టిబిలిటి

(1) ఎక్కువ మరియు ఋణాత్మకం

(2) ఎక్కువ మరియు ధనాత్మకం

(3) చాలా తక్కువ మరియు ధనాత్మకం

(4) చాలా తక్కువ మరియు ఋణాత్మకం

109. కటక సామర్థ్యం అనగా

(1) నాభ్యంతరము యొక్క వ్యుత్క్రమనం సెంటీమీటర్లలో

(2) నాభ్యంతరము నకు రెట్టింపు

(3) నాభ్యంతరం యొక్క వ్యుత్క్రమనం మీటర్లలో

(4) కటక నాభ్యంతరము మీటర్లలో

110. ఈ గ్రహము మీద ఆక్సిజన్ మరియు నీటి ఆవిరితో కూడిన వాతావరణం ఉంది

(1) కుజుడు

(2) బుధుడు

(3) బృహస్పతి

(4) యురేనస్

111. M.K.S. మరియు S.I. పద్ధతులలో సామర్థ్యమునకు ప్రమాణాలు

(1) ఆంపియర్

(2) వాట్

(3) ఓమ్

(4) ఎర్గ్

112. $Cl^-$, $O^{2-}$, $F$, $Ca^{2+}$, $Fe^{3+}$ లలో ఒకే సంఖ్యలో ఎలక్ట్రానులు కలిగినవి

(1) $Ca^{2+}$ మరియు $Fe^{3+}$

(2) $F$ మరియు $Cl^-$

(3) $Ca^{2+}$ మరియు $Cl^-$

(4) $O^{2-}$ మరియు $F$

Adda247 GET IT ON Google Play



113. "అంగముులు" ఏ మత పవిత్రగ్రంథములు

(1) జుడాయిజం

(2) జైన మతము

(3) బౌద్ధ మతము

(4) హిందూ మతము

114. 'సుహృల్లేఖ' అనే గ్రంథమును రాసినవారు

(1) హర్షవర్ధనుడు

(2) బాణుడు

(3) ఆచార్య నాగార్జునుడు

(4) కాళిదాసు

115. 'సట్లెజ్ నుండి ఘగ్గర్' వరకు కాలువను త్రవ్వించిన వారు

(1) జలాలుద్దీన్ ఖిల్జి

(2) బాల్బన్

(3) అల్లాఉద్దీన్ ఖిల్జి

(4) ఫిరోజ్ తుగ్లక్

116. భూ సర్వేను నిర్వహించి రైతులకు భూహక్కు పట్టాలను ఇచ్చే పద్ధతిని ముందుగా ప్రవేశ పెట్టినవారు

(1) జహంగీర్

(2) అల్లాఉద్దీన్ ఖిల్జి

(3) షేర్‌షా

(4) షాజహాను

117. 'ఐహోల్ శాసనం' హర్షుని గురించి ఈ విధంగా ప్రస్తావించింది.

(1) పరమేశ్వర

(2) దేవపుత్ర

(3) సకలోత్తరాపథేశ్వరుడు

(4) మహారాజాధిరాజ

118. కొంతమంది మంత్రులు విధానాల నిర్ణయంలో పాల్గొనక పోయినప్పటికి చిన్న చిన్న శాఖలను స్వతంత్రంగా నిర్వహిస్తారు. ఈ మంత్రులను ఇలా పిలుస్తాము.

(1) కాబినెట్ మరియు డిప్యూటి మంత్రులు

(2) డిప్యూటి మంత్రులు

(3) స్టేట్ మంత్రులు

(4) కాబినెట్ మంత్రులు

Adda247

GET IT ON Google Play



**119.** ఏ బిల్లుల విషయంలో రెండు సభలమధ్య భిన్నాభిప్రాయాలు వ్యక్తమైతే ఉభయ సభల సంయుక్త సమావేశం జరగదు

(1) ప్రైవేటు బిల్లు

(2) ఆర్థిక బిల్లు

(3) భూ సంస్కరణల బిల్లు

(4) రాష్ట్రాల మధ్య సరిహద్దు మార్పునకు సంబంధించినవి

**120.** దక్షిణాఫ్రికాలో సామ్రాజ్యవాద, జాత్యాహంకార వ్యతిరేక పోరాటాన్ని బలపరిచిన అలీన రాజ్యాల శిఖరాగ్ర సమావేశం

(1) హవానా సమావేశం

(2) బెల్‌గ్రేడ్ సమావేశం

(3) హరారే సమావేశం

(4) న్యూఢిల్లీ సమావేశం

**121.** బి.టెక్ 2 వ సం॥ చదువుతున్న ఒక విద్యార్థి తన ఫీజు రీఎంబెర్స్‌మెంటు సమస్య గురించి ప్రభుత్వంకు ఒక పిటీషన్ ను పెట్టుకున్నాడు. విద్యార్థి ఈ రకమైన హక్కును ఉపయోగించుకున్నాడు.

(1) రాజకీయ హక్కు

(2) పౌర హక్కు

(3) నైతిక హక్కు

(4) సహజ హక్కు

**122.** తలసరి వాస్తవ ఆదాయమును కనుగొనుటకు సూత్రము.

(1) $\text{తలసరి వాస్తవ ఆదాయము} = \dfrac{\text{పన్నుల ద్వారా వచ్చు ఆదాయం}}{\text{జనాభా}}$

(2) $\text{తలసరి వాస్తవ ఆదాయము} = \dfrac{\text{స్థూల జాతీయోత్పత్తి}}{\text{జనాభా}}$

(3) $\text{తలసరి వాస్తవ ఆదాయము} = \dfrac{\text{స్థిరధరలలో జాతీయాదాయము}}{\text{జనాభా}}$

(4) $\text{తలసరి వాస్తవ ఆదాయము} = \dfrac{\text{జాతీయాదాయము}}{\text{జనాభా}}$

**123.** ఒక కంపెనీలో జపాన్ యొక్క ఈక్విటి 70% మరియు ఇండియా ఈక్విటి 30% ఐన. ఆ కంపెనీ ఈ రంగంలోనికి వస్తుంది.

(1) మిశ్రమ రంగం

(2) విదేశీ రంగం

(3) ప్రైవేటు రంగం

(4) పబ్లిక్ రంగం

**124.** ఆంధ్ర ప్రదేశ్ ఆదాయపు వాటా ఎక్కువగా ఈ రంగం లేదా రంగాల నుండి లభిస్తుంది

(1) ప్రాథమిక, ద్వితీయ రంగం

(2) తృతీయ రంగం

(3) ద్వితీయ రంగం

(4) ప్రాథమిక రంగం

Adda247
GET IT ON Google Play



125. లండన్‌లోని $0^0$ గ్రీనిచ్ రేఖాంశము పై మధ్యాహ్నం 12 గంటలయినప్పుడు $82\frac{1}{2}^0$ వద్ద ఉన్న అలహాబాద్‌లో స్థానిక కాలం

(1) 6.30 pm

(2) 12.00 pm

(3) 5.30 pm

(4) 6.30 am

126. భూమి అంతర్భాగంలో సంపీడన బలాలు పనిచేయడం వలన ఏర్పడే పర్వతాలు

(1) అవశిష్ట పర్వతాలు

(2) అగ్ని పర్వతాలు

(3) ఖండ పర్వతాలు

(4) ముడుత పర్వతాలు

127. భారత దేశములో ఎక్కువగా లభించే అలోహ ఖనిజం

(1) రాగి

(2) వెండి

(3) ముత్యములు

(4) బంగారం

128. వేసవి కాలంలో $0^0$ అక్షాంశము వద్ద పగటి ప్రమాణం 12 గం॥లు ఉంటే, $90^0$ అక్షాంశము వద్ద పగటి ప్రమాణం

(1) ఆరు నెలలు

(2) నాలుగు నెలలు

(3) రెండు నెలలు

(4) ఒక నెల

129. నిక్షేపిత మైదానానికి ఒక ఉదాహరణ

(1) యమునా మైదానం

(2) బ్రహ్మపుత్ర మైదానం

(3) గోదావరి మైదానం

(4) సట్లెజ్ మైదానం

130. వికోషీకరణం చెంది ఎత్తును, పరిమాణాన్ని కోల్పోగా ఏర్పడిన పర్వతాలను ఈ విధంగా పిలుస్తాము.

(1) అగ్ని పర్వతాలు

(2) ఖండ పర్వతాలు

(3) ముడుత పర్వతాలు

(4) అవశిష్ట పర్వతాలు

Adda247 GET IT ON Google Play



## PART-VIII
## TEACHING METHODOLOGY - TELUGU

131. ఉప వాచకము సందలి భాషా స్థాయి ఈ విధంగా ఉండాలి

(1) విద్యార్థులు చదువుతున్న తరగతి కంటే పై స్థాయిలో కాని, చదువుతున్న తరగతి స్థాయిలో నైనా ఉండాలి

(2) విద్యార్థులు చదువుతున్న తరగతి కంటే కింది స్థాయిలో కాని, చదువుతున్న తరగతి స్థాయిలో నైనా ఉండాలి

(3) విద్యార్థులు చదువుతున్న తరగతి కంటే పై తరగతి స్థాయిలో ఉండాలి

(4) విద్యార్థులు చదువుతున్న తరగతి కంటే కింది తరగతి స్థాయిలో ఉండాలి

132. వ్యాకరణ బోధనలో 'ప్రదర్శన' సోపానము నందు మొదటి ఉప సోపానము

(1) సూత్రీకరణము

(2) ఉన్ముఖీకరణము

(3) అంశ వివరణ

(4) అంశ సేకరణ

133. బోధనాభ్యసన ప్రక్రియలో ఉపాధ్యాయులు వినియోగించే దృశ్య బోధనోపకరణాలు ఇవి.

(1) పాఠ్యపుస్తకాలు, వార్తాపత్రికలు, గోడపత్రిక

(2) రేడియో, గోడపత్రిక, మెరుపులట్టలు

(3) వార్తాపత్రికలు, సెల్‌ఫోన్, టేప్‌రికార్డర్

(4) రేడియో, పాఠ్యపుస్తకాలు, టెలివిజన్

134. మొదట భాషలో గుర్తించిన ప్రధాన సామర్థ్యాలు, ఉపసామర్థ్యాలు క్రమంగా ఇలా ఉండాలి

(1) ప్రధాన సామర్థ్యాలు–4; ఉపసామర్థ్యాలు–80

(2) ప్రధాన సామర్థ్యాలు–95; ఉపసామర్థ్యాలు–9

(3) ప్రధాన సామర్థ్యాలు–9; ఉపసామర్థ్యాలు–95

(4) ప్రధాన సామర్థ్యాలు–5; ఉపసామర్థ్యాలు–90

135. వర్ణమాలలో తరుచుగా రాని అక్షరాలను తీసివేసి మిగిలిన వాటిని మొదట నేర్పడాన్ని ఇలా పిలుస్తారు.

(1) వాక్య పద్ధతి

(2) నవీనాక్షర పద్ధతి

(3) ప్రాచీనాక్షర పద్ధతి

(4) పద పద్ధతి

136. నటరాజ 'ఢమరుక' శబ్దం నుంచి ఆవిర్భవించిన మాహేశ్వర సూత్రాల సంఖ్య

(1) పద్దెనిమిది

(2) పదునాలుగు

(3) పదహారు

(4) పన్నెండు

Adda247
GET IT ON Google Play



**137.** A child who has not learnt any English can identify names of consumer goods like Lux soap, Bingo chips, etc. We call this type of reading ..............

(1) guessing
(2) organic reading
(3) reading beyond the lines
(4) reading between the lines

**138.** Attitude tests, proficiency tests, intelligence tests are special items that are assessed using standardized tests. These are prepared by ................

(1) parents and experts
(2) teachers and parents
(3) teachers and students
(4) professionals and experts

**139.** To give importance to poetry, prose, drama, grammar, composition, etc. in curriculum construction, the principle that is to be borne in mind is ..........

(1) principle of variety
(2) principle of co-relation
(3) principle of flexibility
(4) principle of harmonious development

**140.** 'Criterion referenced evaluation' means the students progress ......

(1) with reference to the standard set by the community
(2) with reference to the progress made by their peer groups in the class
(3) with reference to the standard set by their teacher
(4) with reference to their own selves

**141.** In the word, 'congratulate', the stress is on the ................

(1) fourth syllable
(2) third syllable
(3) second syllable
(4) first syllable

**142.** Who criticized that the structural theories of language cannot account for the fundamental characteristics of the language?

(1) Pittman
(2) Chomsky
(3) Frisby
(4) Hymes

Adda247

GET IT ON Google Play



143. ఈ క్రింది వానిలో బహుళైచ్ఛిక ప్రశ్నల తయారీకి సంబంధము లేని నియమము

(1) ప్రశ్నల ప్రత్యామ్నాయ జవాబుల సంఖ్య సమానంగా ఉండకూడదు

(2) అన్ని ప్రత్యామ్నాయ జవాబులు సంభవనీయంగా ఉండాలి

(3) ప్రశ్న మూలము స్పష్టంగా ఉండాలి

(4) ఇచ్చిన ప్రశ్నకు ఒకే సరైన జవాబు ఉండాలి

144. 'రెండు సమాంతర రేఖలను ఒక తిర్యగ్రేఖ ఖండించిన, వాటి సాదృశ్య కోణాలు, ఏకాంతర కోణాలు సమానమని' సాధారణీకరించుటకు ఉపాధ్యాయుడు ఈ బోధనా పద్ధతిని ఉపయోగిస్తాడు.

(1) సమస్య పరిష్కార పద్ధతి

(2) ఆగమన పద్ధతి

(3) ప్రకల్పనా పద్ధతి

(4) నిగమన పద్ధతి

145. గణితములో ప్రయోగశాల పద్ధతి యొక్క ఒక ప్రయోజనము

(1) బోధనకు తక్కువ సమయం పడుతుంది

(2) కృత్యం ద్వారా అభ్యసన జరుగుతుంది

(3) ఉపాధ్యాయునికి భారం తగ్గుతుంది

(4) అన్ని పాఠ్యాంశాల బోధనకు పర్తిస్తుంది

146. 'కాలమానం' అనే పాఠ్యాంశమును బోధించుటకు నీవు ఎంచుకునే ప్రభావవంతమైన బోధనోపకరణం

(1) నల్లబల్ల

(2) పెగ్ బోర్డు

(3) పనిచేయు నమూనాలు

(4) ఫ్లాష్‌కార్డులు

147. 'విద్యార్థి తెలిసిన యదార్థాల నుండి సామాన్యకరణ చేస్తాడు' అనే స్పష్టీకరణ ఈ బోధనా లక్ష్యానికి చెందినది

(1) నైపుణ్యము

(2) వినియోగము

(3) అవగాహన

(4) జ్ఞానము

148. 'ఒక వృత్తంలోని సరూప వృత్త ఖండాలు వాటి 'జ్యా'ల వర్గాల నిష్పత్తిలో ఉంటాయి' అని తెలిపిన శాస్త్రజ్ఞుడు

(1) హిపోక్రటిస్

(2) ప్లేటో

(3) ఆర్కిమెడిస్

(4) పైథాగరస్

Adda247
GET IT ON Google Play



149. ఉపాధ్యాయుడు అప్రమత్తంగా ఉండి, విజ్ఞాన శాస్త్ర బోధన-అభ్యసనలో పాఠశాల చుట్టూ ఉన్న పరిసరాలలో ఉన్న వనరులను సమర్థవంతముగా ఉపయోగిస్తే, క్రింది వానిలో ఒకటి వర్తించదు.

(1) ఏకమొత్త ఉపగమనం లోపించింది.

(2) పాఠశాల, సమాజం సన్నిహితం చేయబడతాయి.

(3) విజ్ఞాన శాస్త్రం మూర్త దశలో తీసుకు రాబడుతుంది.

(4) ధనంతో నిమిత్తం లేకుండా ఉత్తమ విజ్ఞాన శాస్త్ర విద్య విద్యార్థులకు అందించబడుతుంది.

150. క్రింది వానిలో ఒకటి పాఠశాల వివిధ సబ్జక్టుల మధ్య సహసంబంధ ఆవశ్యకతకు ప్రమేయము లేనిది.

(1) జ్ఞానాన్ని సమైక్య పరుస్తుంది

(2) ఉపాధ్యాయులకు శ్రమతో కూడుకున్నది

(3) అభ్యసన బదలాయింపు జరుగుతుంది

(4) పాఠ్యవిషయాలు నేర్చుకోవడం ఆసక్తి కరంగా ఉంటుంది

151. ప్రజాస్వామ్య సమాజంలో సమర్థవంతంగా జీవించడానికి కొన్ని ప్రవర్తనా సామర్థ్యాలు ఆవశ్యకం. ఈ ప్రవర్తనా సామర్థ్యాలను వృద్ధి చేసే అభ్యసనానుభవాల సమూహామే –

(1) మూల పాఠ్యప్రణాళిక

(2) రాష్ట్ర పాఠ్యప్రణాళిక

(3) గూఢ పాఠ్యప్రణాళిక

(4) జాతీయ పాఠ్యప్రణాళిక

152. CBSE సూచించిన ప్రకారము క్రింది వానిలో ఒకటి CCE యొక్క లక్ష్యముగా పరిగణింపబడదు

(1) ఆశించిన ప్రమాణములో నిష్పాదన నిర్వహించుటకు మూల్యాంకనము ఒక గుణాత్మక నియంత్రణ యుక్తిగా ఉపయోగించును.

(2) బోధనాభ్యసన ప్రక్రియలో మూల్యాంకనమును అంతర్భాగముగా చేయును.

(3) ఆలోచనా ప్రక్రియకు ప్రాముఖ్యత ఇచ్చుచూ, బట్టీ స్మృతికి కూడా ప్రాముఖ్యత ఇచ్చును.

(4) జ్ఞానాత్మక, మానసిక చలనాత్మక, భావావేశ నైపుణ్యాలను అభివృద్ధి పరచుటకు సహాయపడును.

Adda247 GET IT ON Google Play



153. విజ్ఞాన శాస్త్రం విద్యార్థులకు ఈ పద్ధతిలో శిక్షణ ఇస్తుంది. అది వారిలో సమస్యల నిష్పాక్షిక పరిశీలన, మానసిక ఏకాగ్రత, క్రమబద్ధమైన ఆలోచనా సరళి, ఓర్పు, సరియైన నిర్ణయాలు చేయడం, నిశిత పరిశీలన వంటి కొన్ని సుగుణాలను పెంపొందిస్తుంది. దీనికి కారణమైన పద్ధతి, విలువను గుర్తించండి.

(1) శాస్త్రీయ పద్ధతి మరియు క్రమశిక్షణా విలువ

(2) సమస్యా పరిష్కార పద్ధతి మరియు నైతిక విలువ

(3) ప్రకల్పనా పద్ధతి మరియు సాంఘిక విలువ

(4) అన్వేషణా పద్ధతి మరియు సృజనాత్మక విలువ

154. విజ్ఞాన శాస్త్ర నిర్వచనాన్ని బట్టి, విద్యార్థి విజ్ఞాన శాస్త్ర స్వభావాన్ని ఇలా అవగాహన చేసికొంటాడు.

శాస్త్రం =

A) పద్ధతులు + జ్ఞానం

B) ప్రక్రియ + ఫలితం

C) జ్ఞానం + జ్ఞానం సముపార్జించే మార్గం

D) శాస్త్రీయ పద్ధతి + శాస్త్రీయ అభిరుచి + శాస్త్రీయ కార్యము

పై వానిలో సరికాని దానిని గుర్తించండి.

(1) D)

(2) C)

(3) B)

(4) A)

Adda247
GET IT ON Google Play



155. స్థానిక సమాజమును పాఠశాలకు రప్పించుటకు ఈ కృత్యము ఒక ఉదాహరణ

(1) సామాజిక సంక్షేమ సేవ కార్యక్రమాలు

(2) కమ్యూనిటి సర్వే

(3) విజ్ఞాన విహార యాత్రల నిర్వహణ

(4) పూర్వ విద్యార్థుల సంఘం ఏర్పాటు

156. 'సింపోజియమ్స్'ను నడుపుట ఈ బోధనా విధానంలో జరుగును

(1) సమస్యా పరిష్కార పద్ధతి

(2) చర్చా పద్ధతి

(3) వక్తృత్వం

(4) సాంఘిక ఉద్గార పద్ధతి

157. "సూర్యుడు ఉదయించ కుంటే ఏమి జరుగుతుంది?" – అనుప్రశ్న ఈ లక్ష్యసాధనకు ఉద్దేశించబడింది.

(1) అవగాహన

(2) వినియోగం

(3) వైఖరి

(4) నైపుణ్యం

158. ఇది జాతీయోద్యమమునకు చెందిన అతివాద శకం

(1) 1921 నుండి 1947 వరకు

(2) 1885 నుండి 1905 వరకు

(3) 1906 నుండి 1920 వరకు

(4) 1857 నుండి 1884 వరకు

159. 'వర్షపాతం–అడవులు' – అను పాఠాన్ని నేర్చుకున్న తర్వాత విద్యార్థి వర్షపాత విస్తరణ పెరిగినచో అడవులు కూడా పెరుగునని గుర్తిస్తాడు. ఇది ఈ లక్ష్యసాధనకు నిదర్శనము.

(1) అవగాహన – సంబంధాలను గుర్తించుట

(2) విశ్లేషణ – పరస్పర సంబంధాల విశ్లేషణ

(3) వినియోగం – కారణాలను తెల్పుట

(4) వినియోగం – విశ్లేషించుట

160. ఇందులో ఆశయాలకు, లక్ష్యాలకు గల తేడాను సూచించు అంశం

(1) ఆశయాలు తాత్కాలిత విలువలను ప్రదర్శిస్తాయి, లక్ష్యాలు శాశ్వత విలువలను ప్రదర్శిస్తాయి

(2) ఆశయాల పరిధి సంక్షిప్తంగా ఉంటుంది, లక్ష్యాల పరిధి విశాలంగా ఉంటుంది

(3) ఆశయాలు సాధారణమైనవి, లక్ష్యాలు నిర్దిష్టమైనవి

(4) ఆశయాలు స్వల్పకాలిక సాధితాలు, లక్ష్యాలు దీర్ఘకాలిక సాధితాలు